అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి బదిలీ

● హుజూర్‌నగర్ ఆర్డీఓ నర్సాపూర్‌కు

సూర్యాపేట/హుజూర్‌నగర్, ఫిబ్రవరి 28 : జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వెంకట్‌రెడ్డి బదిలీ అయ్యారు. హనుమకొండ అదనపు కలెక్టర్‌గా ప్రభుత్వం బదిలీ చేస్తూ బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఆయన స్థానంలో జగిత్యాల అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బీఎస్ లతను సూర్యాపేట అదనపు కలెక్టర్ (రెవెన్యూగా) నియమించింది. హుజూర్‌నగర్ ఆర్డీఓ జగదీశ్వర్‌రెడ్డి కూడా బదిలీ అయ్యారు. ఆయనను నర్సపూర్ ఆర్డీఓగా బదిలీ కాగా ఆయన స్థానంలో నర్సపూర్ ఆర్డీఓ వి.శ్రీనివాసులు హుజూర్‌నగర్ ఆర్డీఓగా నియమితులయ్యారు.

గురువారం ఆయన పదవీ బాధ్యతలు స్వీకరించనున్నారు.

హుజూర్‌నగర్ మున్సిపల్ వైస్ చైర్మన్‌గా సంపత్‌రెడ్డి

వైస్ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేస్తున్న సంపత్‌రెడ్డి

హుజూర్‌నగర్, ఫిబ్రవరి 28 : హుజూర్‌నగర్ మున్సిపల్ వైస్ చైర్మన్‌గా కోతి సంపత్‌రెడ్డి బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు. గత నెల 24న బీఆర్ఎస్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వర్‌రావుపై కాంగ్రెస్ అవిశ్వాసం నెగ్గడంతో నూతన వైస్ చైర్మన్ ఎంపికకు నోటికేషన్ విడుదల చేశారు. మున్సిపల్ కార్యాలయంలో ఆర్డీఓ జగదీశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో కౌన్సిలర్లతో వైస్ చైర్మన్ ఎంపిక కోసం ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో 28 కౌన్సిలర్లకు గాను 21 మంది కౌన్సిలర్లు 3వ వార్డు కౌన్సిలర్ కోతి సంపత్‌రెడ్డికి మద్దతు తెలుపడంతో ఆయన ఎన్నికయ్యారు. అనంతరం సంపత్ చేత ఆర్డీఓ ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గిల్లి అర్చనారవి, కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

కోదాడ ఎంపీపీగా రాణి ప్రమాణ స్వీకారం

ఎంపీపీ రాణికి శుభాకాంక్షలు తెలుపుతున్న ప్రజా ప్రతినిధులు

కోదాడ రూరల్, ఫిబ్రవరి 28 : కోదాడ ఎంపీపీగా మల్లెల రాణి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మాజీ ఎంపీపీ చింతా కవితారెడ్డిపై అవిశ్వసం నెగ్గడంతో బుధవారం ఆర్డీఓ సూర్యానారాయణ అధ్వర్యంలో ఎంపీడీఓ కార్యాలయంలో ఎన్నికను నిర్వహించగా నూతన ఎంపీపీగా వైస్ ఎంపీపీ మల్లెల రాణి ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. మండలంలోని 11 మందికి ఎంపీటీసీలకు ఇద్దరు మరణించగా, 9 మందికి గాను ఆరుగురు ఎంటీపీసీలు హాజరయ్యారు. కార్యక్రమంలో జడ్పీటీసీ మండలపు కృష్ణకుమారి, కోదాడ పీఏసీఎస్ చైర్మన్, వైస్ చైర్మన్లు ఓ.శ్రీనివాస్‌రెడ్డి, బుడిగం నరేశ్, ఎంపీడీఓ రాంచర్‌రావు, ఎంపీఓ పాండురంగన్న, అమరనాయిని వెంకటేశ్వర్‌రావు, సాధినేని అప్పారావు, తుమాటి వరప్రసాద్‌రెడ్డి, బ్రహ్మయ్య, రామారావు, ఎం.శేషు, శెట్టి పూర్ణ నాగేంద్ర బాబు, సుమన్‌రెడ్డి పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

● ఎంపీపీ రేణుకాలక్ష్మీనర్సయ్యయాదవ్

జాజిరెడ్డిగూడెంలో సీసీ రోడ్డు పనులు ప్రారంభిస్తున్న ఎంపీపీ రేణుకాలక్ష్మీనర్సయ్యయాదవ్

అర్వపల్లి, ఫిబ్రవరి 28 : గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం కృషి చేస్తున్నదని ఎంపీపీ మన్నె రేణుకాలక్ష్మీనర్సయ్యయాదవ్ అన్నారు. బుధవారం జాజిరెడ్డిగూడెంలో ఎంఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.10 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సందీప్‌కుమార్, ఎంపీటీసీ నర్సింగ నాగమ్మశ్రీనివాస్, నాయకులు శిగ ననీర్‌గౌడ్, దాసరి సోమయ్య, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

కోమటికుంటలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం

కోమటికుంట గ్రామంలో సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎంపీపీ గోపాల్

పాలకవీడు, ఫిబ్రవరి 28 : మండలంలోని కోమటికుంట గ్రామంలో సీసీ నిర్మాణ పనులను ఎంపీపీ గోపాల్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఎంఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.10 లక్షలు వెచ్చించి గ్రామంలో సీసీ రోడ్డు పనులు చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ ప్రత్యేక అధికారి తాసీల్దార్ శ్రీదేవి, కాంగ్రెస్ నాయకులు మోతీలాల్‌నాయక్, శ్రీనివాస్, నాగరాజు సుబ్బు, ఆంజనేయులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ : చైతన్య టెక్నో స్కూల్ విద్యార్థులు తయారు చేసిన ఆవిష్కరణను పరిశీలిస్తున్న సీఐ చరమందరాజు

కోదాడ టౌన్ : ఎస్ఆర్ఎం పాఠశాలలో విద్యార్థుల పరిశోధనలను పరిశీలిస్తున్న జన విజ్ఞాన వేదిక నాయకులు డీఎన్.స్వామి, రామ నర్సయ్య

సూర్యాపేట అర్బన్ : సైన్స్ ఎగ్జిబిషన్‌ను తిలకిస్తున్న అధ్యాపకులు

పాఠశాలల్లో సైన్స్ డే

జాతీయ సైన్స్ దినోత్సవాన్ని బుధవారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. భారతరత్న, నోబెల్ అవార్డు గ్రహీత డాక్టర్ సర్ సి.వి.రామన్ చిత్రపటానికి అధ్యాపకులు, విద్యార్థులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా దైనందిన జీవితాన్ని సులభతరం చేసేలా విద్యార్థుల ఆవిష్కరణల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. రోబోట్, చంద్రయాన్-3 ఉపగ్రహం రాకెట్ నమూనా, సులువుగా విత్తనాలు వేసే పరికరం, మంకీ గన్, వాల్కనో, సులువుగా బరువులను మోసే పరికరం, నీటిని శుద్ధి చేసే విధానం, కాంతి దర్పణాలు, విద్యుత్ ప్రవాహం, అయస్కాంతాలకు సంబంధించిన వివిధ ప్రయోగాలను విద్యార్థులు ప్రదర్శించారు. ఉత్తమ ప్రదర్శనలకు, అలాగే చిత్రలేఖనం, క్విజ్, వ్యాసరచన, ఉపన్యాస పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు.

– నమస్తే తెలంగాణ నెట్‌వర్క్

అనంతగిరి : సాయి పబ్లిక్ పాఠశాలలో సైన్స్ పరికరాలను ప్రదర్శిస్తున్న విద్యార్థినిలు

చివ్వెంల : తిమ్మాపురం ప్రభుత్వ పాఠశాలలో సైన్స్ ప్రదర్శనలో విద్యార్థులు

ఆత్మకూర్.ఎస్ : కోటపహాడ్ పాఠశాలలో సి.వి.రామన్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

కోదాడ : ప్రాజెక్ట్ ప్రదర్శనలు ప్రారంభిస్తున్న కేఆర్ఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ నాగు

మోతె : సైన్స్ ప్రయోగంలో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

నేరేడుచర్ల : పెంచికల్‌దిన్నలో విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

విశ్వకర్మ యోజనపై అవగాహన కల్పించాలి

● కలెక్టర్ ఎస్.వెంకట్రావ్

విశ్వకర్మ పథకం అమలుపై అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ ఎస్.వెంకట్రావ్

సూర్యాపేట, ఫిబ్రవరి 28 : విశ్వకర్మ పథకం నిరంతర ప్రక్రియ అని, ఆ దిశగా గ్రామీణ , పట్టణ ప్రాంతాల్లో ప్రజలను చైతన్యం చేసి వారిని ఆర్థికంగా బలోపేతం చేయడానికి కృషి చేయాలని కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ అధికారులను ఆదేశించారు. బుధవారం తన చాంబర్‌లో పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో విశ్వకర్మ పథకంపై సమావేశం నిర్వహించి మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు 5,190 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. వాటిలో 1,451 దరఖాస్తులు పరిశీలన చేయడం జరిగిందన్నారు. వాటిని సెకండ్ స్టేజ్ పరిశీలనకు పంపించినట్లు చెప్పారు. అక్కడి నుంచి మూడో స్టేజీలో రాష్ట్ర స్థాయికి 936 దరఖాస్తులు పంపగా 737 దరఖాస్తులు అమోదం పొందినట్లు వెల్లడించారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను వెంటనే పరిశీలన చేసి పంపించాలని పేర్కొన్నారు. సమావేశంలో పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ సీతారాం, ఎంఎస్ ఎంఈ శాఖ సహాయ సంచాలకుడు శ్రీనివాస్ రావు, డీపీఓ సురేశ్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

ట్రైనీ ఐపీఎస్‌కు రెవెన్యూ విభాగంలో శిక్షణకు ఆదేశం

ట్రైనీ ఐపీఎస్ అధికారి రాజేశ్‌మీనాకు రెవెన్యూ విభాగంలో శిక్షణ అందించేందుకు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్‌ను ట్రైనీ ఐపీఎస్ అధికారి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూలోని అని విభాగాలపై అవగాహన కల్పించాలని సూచించారు. అలాగే తిరులమగిరి తాసీల్దార్ కార్యాలయంలో ఒక రోజు శిక్షణకు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. దాంతో పాటు కలెక్టరేట్‌లోని పాలన విభాగం, మున్సిపల్, గ్రామ పంచాయతీ, ఎన్నికల నిర్వహణ, ఆయుధాల లైసెన్స్, ల్యాండ్ విభాగంలో శిక్షణ అందించాలని పేర్కొన్నారు.

మార్చి 9న జాతీయ లోక్ అదాలత్

● జిల్లా ప్రధాన న్యాయమూర్తి రాజగోపాల్

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.రాజగోపాల్

సూర్యాపేట లీగల్, ఫిబ్రవరి 28 : మార్చి 9న నిర్వహించతలపెట్టిన జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.రాజగోపాల్ అన్నారు. బుధవారం కోర్టు భవనంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. న్యాయవాదులు, పోలీసుల సహకారం లేనిదే లోక్ అదాలత్‌లు విజయవంతం కావని, కావునా అంతా కలసి కట్టుగా పని చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి పి.శ్రీవాణి, సూర్యాపేట జూనియర్ సివిల్ జడ్జిలు కె.సురేశ్, జె.ప్రశాంతి, ఎస్పీ రాహుల్ హెగ్డే, అడిషనల్ ఎస్పీ నాగేశ్వర్‌రావు, సైబర్ క్రైమ్ డీఎస్పీ పి.శ్రీనివాస్‌రావు, ఇన్‌స్పెక్టర్ లక్ష్మీనారాయణ, సూర్యాపేట డీఎస్పీ రవి,జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

అదనపు జిల్లా కోర్టు లోక్ అదాలత్ సభ్యుల నియామకం

హుజూర్‌నగర్ : రెండో అదనపు జిల్లా కోర్టు లోక్ అదాలత్ సభ్యులుగా చల్లా కృష్ణయ్య, కమతం నాగార్జునను నియమిస్తూ జిల్లా ప్రధాన న్యాయమూర్తి రాజగోపాల్ ఉత్తర్వులు జారీ చేశారు. మార్చి 9న నిర్వహించే లోక్ అదాలత్‌కు వీరు సభ్యులుగా వ్యవహరించానున్నారు.

అభాగ్యులకు అండగా నిలువాలి

● సూర్యాపేట లేడీస్ టైలర్స్ అసోషియేషన్

చివ్వెంల : ఆలేటి ఆటం వరల్డ్‌లో అన్నదానం చేస్తున్న సూర్యాపేట లేడీస్ టైలర్స్ అసోషియేషన్ సభ్యులు

చివ్వెంల, ఫిబ్రవరి 28 : సమాజంలో అభాగ్యులకు దాతలు అండగా నిలువాలని సూర్యాపేట లేడీస్ టైలర్స్ అసోషియేషన్ అధ్యక్షురాలు భువనగిరి చంద్రకళ కోరారు. మున్సిపాలిటీ పరిధిలోని కుడకుడలో గల ఆలేటి ఆటంవరల్డ్‌లో బుధవారం టైలర్స్ డే సందర్భంగా సూర్యాపేట లేడీస్ టైలర్స్ అసోషియేషన్ ఆధ్వర్యంలో మానసిక దివ్యాంగులకు అన్నదానం చేసి మాట్లాడారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు జగదీశ్, కార్యదర్శి విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

టైలరింగ్ వర్కర్ల సమస్యల పరిష్కారానికి కృషి

బొడ్రాయిబజార్ : టైలర్స్ వర్కర్స్ యూనియన్ కార్మికుల సమస్యల పరిష్కారానికి ఏఐటీయూసీ కృషి చేస్తున్నదని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మేకల శ్రీనివాస్‌రావు, జిల్లా మాజీ నాయకుడు బొమ్మగాని శ్రీనివాస్‌లు అన్నారు. స్థానిక ధర్మభిక్షం భవన్‌లో టైలరింగ్ డే వేడుకలను ఘనంగా నిర్వహించి మాట్లాడారు. అనంతరం సీనియర్ టైలర్లు రెబ్బరాందాస్, ఉడుగు మల్లయ్యను సన్మానించారు. కార్యక్రమంలో టైలరింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు దీకొండ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పున్నం రమేశ్, ఉపాధ్యక్షుడు మల్లెల మల్లికార్జున్, కోశాధికారి దీకొండ రవికుమార్, సీపీఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, ఏఐటీయూసీ ప్రాంతీయ కార్యదర్శి నిమ్మల ప్రభాకర్ పాల్గొన్నారు.

కోదాడ : టైలర్స్ డే సందర్భంగా కోదాడ పట్టణంలోని గాంధీ పార్కు సమీపంలో కుట్టు మిషన్ల పితామహుడు ఎలియాస్ హువే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఈశ్వర సంఘం అధ్యక్ష కార్యదర్శి అల్లాబక్షు మునిగంటి నాగాచారి పాల్గొన్నారు.

మఠంపల్లి : టైలర్స్ డే వేడుకలను మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో టైలర్స్ సంఘం అధ్యక్షుడు తాళ్ల సైదులు, గౌరవ అధ్యక్షుడు పిండిప్రోలు రామచంద్రయ్య పాల్గొన్నారు.

దర్జీలను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలి

నేరేడుచర్ల : రెడీమేడ్ రంగంతో దెబ్బతిన్న దర్జీల కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని టైలర్స్ యూనియన్ పట్టణ అధ్యక్షుడు చాంద్‌బాషా అన్నారు. టైలర్స్‌డే సందర్భంగా స్థానిక చౌరస్తా వద్ద సీనియర్ టైలర్ ఎస్.కే సైదులుతో కలిసి జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. ఏపీలో ఇచ్చిన విధంగా దర్జీలకు ప్రతి ఏడాది రూ.12 వేలు తెలంగాణలోనూ అందించాలని డిమాండ్ చేశారు.

గరిడేపల్లి : మండలంలోని పొనుగోడు గ్రామంలో టైలర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఎలియాస్ హోవే జయంతిని ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో టైలర్లు యర మంద వెంకటేశ్వర్లు, బాలసైదా, తుంగతుర్తి రామకృష్ణ, సరికొండ రామరాజు పాల్గొన్నారు.

కుక్కల దాడిలో వంద గొర్రెలు మృతి

తుంగతుర్తి, ఫిబ్రవరి 28 : కుక్కల దాడిలో వంద గొర్రెలు మృతిచెందాయి. ఈ ఘటన మండలంలోని తూర్పుగూడెంలో మంగళవారం రాత్రి జరిగింది. తూర్పుగూడెం గ్రామానికి చెందిన దాయం రవీందర్‌రెడ్డి తన వ్యవసాయ క్షేత్రంలో గొర్రెలను పెంచుతున్నారు. మంగళవారం రాత్రి గొర్రెల మందపై కుక్కలు దాడి చేయడంతో వంద గొర్రెలు మృత్యువాత పడ్డాయి. విషయాన్ని అక్కడి సిబ్బంది యజమాని రవీందర్‌రెడ్డికి తెలుపగా వచ్చి పరిశీలించారు. కొన్ని గొర్లు కొన ఊపిరితో ఉండడంతో వెటర్నరీ సంచాలకులకు సమాచారం ఇవ్వగా వారు వచ్చి పరిశీలించారు. ఈ సందర్భంగా రవీందర్ రెడ్డి మాట్లాడుతూ.. రెండ్రోజుల క్రితం కొత్త గూడెం గ్రామానికి చెందిన సోమల్లుకు చెందిన 18 గొర్రెలను ఇదే విధంగా కుక్కలు దాడి చేసి చంపినట్లు తెలిపాడు. సుమారు రూ.15 లక్షలకు పైగా నష్టం వాటిల్లినట్లు ఆవేదన వ్యక్తం చేశాడు.

నేడు లక్ష్మీతిరుపతమ్మ కల్యాణం

పెన్‌పహాడ్, ఫిబ్రవరి 28 : చీదెళ్ల జాతర బుధవారం ఐదో రోజుకు చేరుకున్నది. భక్తులు భారీగా తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. గురువారం లక్ష్మీతిరుపతమ్మ-గోపయ్య స్వామి కల్యాణ మహోత్సవం, రుద్రయాగ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించనున్నారు. అన్ని ఏర్పాట్లు చేసినట్లు చైర్మన్ మోదుగు నర్సిరెడ్డి, వైస్ చైర్మన్ రాజీవ్‌గాంధీ, మాజీ సర్పంచ్ పరిడ్డి సీతారాంరెడ్డి, కమిటీ సభ్యులు తెలిపారు.

కబడ్డీ విజేతలు :

తెలుగు రాష్ట్రాల స్థాయిలో ఇన్విటేషన్ కబడ్డీ క్రీడల్లో మొదటి బహుమతి రూ.70 వేలు సూర్యాపేట జిల్లా టీమ్, ద్వితీయ బహుమతి రూ.55 వేలు మిషన్ భగీరథ్ గూడెం, తృతీయ రూ.45 వేలు మిషన్ వైజాక్, చతుర్థి రూ.35 వేలు ఆర్ఆర్‌సీ హైదరాబాద్‌తో పాటు మరి కొన్ని టీమ్‌లు బహుమతులు సాధించినట్లు కబడ్డీ ఆర్గనైజర్లు తెలిపారు.

ఎమ్మార్పీఎస్ తెలంగాణ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడిగా లక్ష్మణ్

బొడ్రాయిబజార్, ఫిబ్రవరి 28 : ఎమ్మార్పీఎస్ తెలంగాణ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడిగా జిల్లా కేంద్రానికి చెందిన పల్లేటి లక్ష్మణ్ మాదిగ నియమితులయ్యారు. ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపన్నమాదిగ మంగళవారం జరిగిన సంఘం సమావేశంలో ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. గౌరవాధ్యక్షుడిగా దుబ్బ రమేశ్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మేళ్లచెర్వు ముక్కంటి, ప్రధాన కార్యదర్శిగా గుడపురి ఉపేందర్, అధికార ప్రతినిధిగా పెద్దపంగు కాటమయ్య, ఉపాధ్యక్షులుగా వంగాల వెంకన్న, రెండపంగు కాశయ్య, ప్రధాన కార్యదర్శులుగా పోతురాజు వెంకన్న, కందుకూరి వీరబాబు, బొల్లెపాగు స్వామిను ఎన్నుకున్నారు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్షయంటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **ఖమ్మం -2 బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **వందనపు కృష్ణమూర్తి** S/o: **రామారావు, వయస్సు :** 62సం॥లు, **వృత్తి :** వ్యాపారం, **నివాసం :** ఇ.నెం.3-7-335/59/1, పంపింగ్‌వెల్ రోడ్డు, గాంధీచౌక్, ఖమ్మం రూరల్, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లెయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : నల్లగొండ జిల్లా వారి ఆజ్ఞాయిషీకి లోబడి కోదాడ సబ్ రిజిస్ట్రార్ వారి కార్యాలయానికి పరిధిలోన యున్న మునగాల మండలం, ఆకుపాముల గ్రామపంచాయితీ మరియు రెవిన్యూలో చేరిన సర్వే నెం. 153/1, 153/2, 154/1, 154/3 మిం.లే. ప్లాట్ నెం. 93, **డాక్యుమెంట్ నెం. 4126/2016** దాఖలా విక్రయ ఖాళీ స్థల విస్తీర్ణము : 150 చ॥గ॥ సరియైన 125.4 చ॥మీ॥ గల స్థిరాస్తికి హద్దులు : **ఉత్తరం :** ప్లాట్ నెం.94 ఖాళా స్థలం (45 అడుగులు), **దక్షిణము:** ప్లాట్ నెం.92 ఖాళా స్థలం (45 అడుగులు), **తూర్పు :** ప్లాట్ నెం.60 ఖాళా స్థలం (30 అడుగులు), **పడమర :** 30 అగ ప్రపోజుడ్ రోడ్డు, (30 అడుగులు).

జి.హరేందర్ రెడ్డి

అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

గంజాయి తరలిస్తున్న ఇద్దరి అరెస్ట్

కోదాడ రూరల్, ఫిబ్రవరి 28 : గంజాయి తరలిస్తున్న ఇద్దరిని కోదాడ రూరల్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ ఘటన బుధవారం జరిగింది. ఆంధ్ర ప్రాంతానికి చెందిన విష్ణు, సాయి ఆటోలో 100 గ్రాముల గంజాయిని తరలిస్తుండగా మండల పరిధి చిమిర్యాల క్రాస్‌రోడ్డు వద్ద పట్టుకున్నట్లు రూరల్ సీఐ రజితారెడ్డి, ఎస్ఐ అనిల్‌రెడ్డి తెలిపారు.

'దివ్యాంగ హక్కుల చట్టాన్ని సమర్థంగా అమలు చేయాలి'

మోతె, ఫిబ్రవరి 28 : దివ్యాంగ హక్కుల చట్టం-2016ను సమర్థవంతంగా అమలు చేయాలని దివ్యాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు గిద్దె రాజేశ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఎస్ఐ యాదవేందర్‌రెడ్డిని కలిసి పుష్పగుచ్చం అందజేసి ఈ మేరకు విజ్ఞప్తి చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. దివ్యాంగులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎస్ఐ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. స్టేషన్ పరిధిలో అవగాహన కల్పించి చట్టం సమర్థవంతంగా అమలయ్యేలా చూడాలని కోరినట్లు తెలిపారు. కార్యక్రమంలో పలువురు దివ్యాంగులు

సమావేశంలో మాట్లాడుతున్న కృష్ణానాయక్

ఎన్నికల హామీలను కాంగ్రెస్ నెరవేర్చాలి

● బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కృష్ణానాయక్

గరిడేపల్లి, ఫిబ్రవరి 28 : ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గుగులోతు కృష్ణానాయక్ అన్నారు. మండలంలోని కల్మల్‌చెర్వు గ్రామంలో బుధవారం జరిగిన పార్టీ సమావేశంలో వైస్ ఎంపీపీ గుత్తికొండ ప్రమీలా వెంకటరమణారెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రవేశపెట్టిన వంద రోజుల్లో అమలు చేస్తామన్న ఆరు గ్యారెంటీలను అమలు చేయలేకపోతుందన్నారు. రైతులకు రూ.2 లక్షల రుణ మాఫీని అమలు చేయకపోగా రైతుబంధును సైతం ఇవ్వలేకపోయారన్నారు. ఎన్నికల్లో గెలిచేంతవరకు ఓ పద్ధతి గెలిచిన తర్వాత మరో పద్ధతిని అవలంబిస్తున్నట్లు దుయ్యబట్టారు. ప్రజలను మాయ చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని కోరారు. సమావేశంలో రైతు విభాగం మండలాధ్యక్షుడు పోతురాజు చంద్రయ్య, మాజీ సర్పంచ్ కుక్కునూరి అంజయ్య, గొర్రెల కాపరుల సంఘం మాజీ అధ్యక్షుడు గంధం ఎల్లయ్య, నాయకులు రంగారెడ్డి, హుస్సేన్ గౌడ్, బచ్చలకూరి శ్రీను, సీతారామ్‌రెడ్డి, కృష్ణారెడ్డి, నవీన్, నన్నేసాహెబ్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ NAMASTHE TELANGANA CLASSIFIEDS

WANTED

★**హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను,** పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-319447-All

CHANGE OF NAME

★**I, MOHAMMED KHAJA MOHINUDDIN,** R/o. 5-8-77/3/B, Ansari Cly., Miryalguda Road, Nalgonda Town, TS. Changed My Name as MOHAMMAD KHAJA MOINUDDIN (New Name), S/o. Mohammed Mustafa Khan.
NT-311644

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/- ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available Minimum 4 Lines, Extra Line - Extra Amount 5% GST అదనం
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777630 | తొలుపునూరి : 9182777638

SRI AUROBINDO'S HIGH SCHOOL E/M
Gaddipally (V), Garidepally (M), Suryapet (Dist)-508201. Ph: 9490688578
RECRUITING TEACHERS
Looking for trained Teachers who are eager to learn and want to bring change in Education System.
Teachers for the following subjects
Secondary Section
Subject: Mathematics with Computer Skills, Science and Social Studies.
Qualification: Graduate/Post Graduate with B.Ed.
Primary Section: : 02 Home Room Teachers (Graduate/TTC)
: 01-Assistant Teacher (12th Pass)
For Candidates with Quality Teaching and Learning Experience-Salary is negotiable
Walk in Interview : March- 2nd to 5th, 3-5 PM